హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర: 70

జిల్లా	లైవ్	డ్రెస్	స్కినెస్
యాదాద్రి	రూ.100	190	210
సూర్యాపేట	రూ.95	140	160
నల్లగొండ	రూ.97	141	160

ఉష్ణోగ్రత గరిష్ఠం 30.0 । కనిష్ఠం 17.4

సంక్రాంతి సందడి ఘురూ

- మూడు రోజుల వేడుకలకు సిద్ధం
- పట్నం నుంచి పల్లెలకు పయనం
- పాఠశాలలకు సెలవులు

తెలుగు రాష్ట్రాల్లో పెద్ద పండుగల్లో ప్రధానమైన సంక్రాంతి సందడి ప్రారంభమైంది. మూడు రోజులపాటు కొనసాగే ఈ వేడుకలకు అంతా సిద్ధమయ్యారు. ఇప్పటికే పిండి వంటల తయారీలో నిమగ్నమైన ఆడపడుచులు వివిధ రకాల వంటకాలు చేస్తున్నారు. ఇక చిన్నారులు గాలిపటాలతో బిజీబిజీగా గడుపుతున్నారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు నేటి నుంచి సెలవులు ప్రకటించగా, గురువారం ఆయా పాఠశాలల్లో సంక్రాంతి సంబురాలు జరుపుకున్నారు. విద్యార్థుల డ్యాన్స్‌లు, కేరింతలతో సందడి వాతావరణం నెలకొంది. ఇక బతుకుదెరువు, ఉపాధి, విద్యావకాశాల కోసం నగరాలు, పట్టణాల్లో నివసించే కుటుంబసభ్యులు పల్లెలకు చేరుతున్నారు.



భువనగిరి పట్టణంలో సంబురాల్లో పాల్గొన్న విద్యార్థులు

చౌటుప్పల్ పట్టణంలో సంక్రాంతి సంబురాల్లో పాల్గొన్న పాఠశాల విద్యార్థులు



భువనగిరిలో చిన్నారి హరిదాసుల సందడి

ఊరెళ్తున్నారా.. జరభద్రం

- ఈ జాగ్రత్తలు పాటిస్తే మీ సొమ్ములు భద్రం
- పోలీసుల విస్తృత ప్రచారం

7

జాగ్రత్తలతోనే రోడ్డు ప్రమాదాల నివారణ

- కలెక్టర్ హనుమంతు కే.జెండగే



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి అర్బన్, జనవరి 11: ముందు జాగ్రత్తలతోనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో రోడ్డు భద్రతా కమిటీ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రమాద సూచికబోర్డులు ఏర్పాటు చేసి, ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. కమిటీలోని వివిధ శాఖలు సమన్వయంతో పని చేయాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవడం, తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో ప్రమాద సూచికలు, మలుపుల వద్ద వేగ నియంత్రికలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారికి సంబంధించి చౌటుప్పల్, ఆందోళ్ మైసమ్మ గుడి, ఖైతాపూర్, ఎల్లగిరి, లక్కారం, ధర్మాజిగూడెం పలు ప్రదేశాల్లో సైన్ బోర్డులు, వేగ నియంత్రికలు, ప్రమాద సూచిక బోర్డులు, లైటింగ్, బ్లింకర్లు, తదితర భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. యాదగిరిగుట్ట మండలం వంగపల్లి-మోటకొండూరుకు వెళ్లే దారిలో ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. సమీక్షలో ఆర్అండ్‌బీ ఈఈ శంకరయ్య, ఏసీపీ కె.శివరాంరెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ ఎం.ప్రభాకర్‌రెడ్డి, రోడ్డు భద్రత ఏసీపీ ఎస్.ఎన్.జావేద్, డీఎంహెచ్‌వో డాక్టర్ పరిపూర్ణాచారి, పీఆర్ ఈఈ ఎన్.వెంకటేశ్వర్లు, ఎంవీఐ ఇమ్రాన్, అహ్మద్, చౌటుప్పల్ మునిసిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్‌రెడ్డి, ఎన్‌హెచ్‌ఏ మేనేజర్ జీ.ఎల్ నవకాంత్, అధికారులు హుస్సేన్, ఎం.సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదును వేగవంతం చేయాలి

మోటకొండూర్: ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదును వేగవంతం చేయాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో కొనసాగుతున్న దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఆన్‌లైన్ గడువు లోపు పూర్తి చేయాలన్నారు. అనంతరం మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సందర్శించి పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో వీరస్వామి, తహసీల్దార్ శాంతిలాల్, డిప్యూటీ తహసీల్దార్ సురేష్ కుమార్ ఉన్నారు.

'దళితబంధు' కొనసాగించాలని వినతి


మోత్కూరు: దళితబంధు పథకంలో గత ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే నిధులు విడుదలచేసి పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని కోరుతూ మోత్కూరు, అడ్డగూడూరు మండలాల దళిత బంధు లబ్ధిదారులు కలెక్టర్ హనుమంతు కె.జెండగేకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో చిప్పలపల్లి మహేంద్రనాథ్, దాసరి తిరుమలేష్, చెడిపల్లి రఘుపతి, రమేష్, అంజయ్య పాల్గొన్నారు.

మల్లన్నసాగర్ నుంచి గోదావరి జలాల రాక

- నేడు తెల్లవారు జామున విడుదల చేయనున్న అధికారులు

తుర్కపల్లి, జనవరి 11: యాదగిరీశుడి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం గండి చెరువును నింపేందుకు మల్లన్నసాగర్ జలాశయం నుంచి ఈ నెల 12న ఉదయం 6గంటలకు గోదావరి జలాలను విడుదల చేస్తున్నట్లు కాళేశ్వరం ప్రాజెక్టు డీఈ శైలేందర్‌రెడ్డి గురువారం తెలిపారు. ప్యాకేజీ 13 కాల్వ గుండా ప్రవహిస్తూ ప్యాకేజీ 15, ప్యాకేజీ 16 కాల్వల ద్వారా గోదావరి జలాలు గండి చెరువుకు చేరుతాయన్నారు. కాల్వ పక్కన ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పిల్లలు ఈతకు వెళ్లవద్దని, ఎవరూ కాల్వలోకి వెళ్లవద్దని సూచించారు. ఈమేరకు జగదేవ్‌పూర్, తుర్కపల్లి తహసీల్దార్ కార్యాలయాల్లో నీటి విడుదలకు సంబంధించి గ్రామాల్లో దండోరా వేయించాలని సూచించారు.

పొదుపుగా నిధుల వినియోగం



- నియోజకవర్గ అభివృద్ధి నిధులు తక్కువగా ఖర్చు
- ఏటా రూ.3 కోట్లు మంజూరు

నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన నిధులను ఖర్చు చేయడంలో ప్రజాప్రతినిధులు పొదుపు పాటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో నియోజకవర్గానికి ప్రభుత్వం రూ.3 కోట్లు కేటాయిస్తోంది. ఇందులో భాగంగా గత ప్రభుత్వం జిల్లాలోని ఆలేరు, భువనగిరి ఎమ్మెల్యేలతోపాటు ఎమ్మెల్సీకి ఏడాదికి రూ.3 కోట్లు విడుదల చేసింది. జిల్లావ్యాప్తంగా మొత్తం రూ.24 కోట్లు మంజూరు కాగా, ఖర్చు చేసింది మాత్రం రూ.4.48 కోట్లు. దీంతో జిల్లాలో పలు అభివృద్ధి పనులు పెండింగ్‌లోనే ఉన్నాయి.

(ఆంధ్రజ్యోతి-యాదాద్రి)

నియోజకవర్గాల అభివృద్ధికోసం గత ప్రభుత్వం సీడీపీ (నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమం) కింద ఏడాదికి రూ.3కోట్లు నిధులు మంజూరు చేసింది. ఎమ్మెల్యేతోపాటు జిల్లా మంత్రి, ఎమ్మెల్సీ కోటా కింద ఏటా ఈ నిధులు విడుదల చేసింది. అయితే ఈ నిధులు పూర్తిస్థాయిలో ఖర్చు చేయలేకపోయారు. అంచనాలు మాత్రం భారీగానే రూపొందించినప్పటికీ పనులు చేపట్టడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచలేకపోయారు. చేపట్టిన పనులకు నిధుల మంజూరు సమస్య, ఇతర కారణాలరీత్యా అంచనాల దశలోనే ఉండిపోయాయి. జిల్లాలో సీడీపీ నిధులతో అధికశాతం పనులు భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చేపట్టారు. ఆలేరు మాజీ ఎమ్మెల్యే చాలా తక్కువ శాతం నిధులు ఖర్చుచేశారు. మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి రెండేళ్లలో రూ.6కోట్ల నిధుల్లో రూ.1.29 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.

నియోజకవర్గాల వారీగా..

ఆలేరు నియోజకవర్గంలో రూ.9 కోట్లు మంజూరు కాగా రూ.91.61లక్షలు, భువనగిరిలో రూ.9కోట్లకు రూ.2.28కోట్లు, మాజీ ఎమ్మెల్సీ కృష్ణారెడ్డికి రూ.6కోట్లు మంజూరు కాగా, వీటిలో రూ. 1.29కోట్లు ఖర్చుచేశారు.

సంవత్సరం	నిధులు	ఖర్చు	పనులు	పూర్తయినవి	ప్రారంభంకానివి
ఆలేరు నియోజకవర్గంలో..					
2021-22	రూ.3కోట్లు	రూ.74.31లక్షలు	79	17	61
2022-23	రూ.3కోట్లు	రూ.17.70లక్షలు	69	4	65
2023-24	రూ.3కోట్లు	-	29	0	29
భువనగిరి నియోజకవర్గంలో..					
2021-22	రూ.3కోట్లు	రూ.1.95కోట్లు	79	52	27
2022-23	రూ.3కోట్లు	రూ.33.32లక్షలు	73	16	57
2023-24	రూ.3కోట్లు	-	34	0	34
ఎలిమినేటి కృష్ణారెడ్డి(మాజీ ఎమ్మెల్సీ) నిధులు					
2021-22	రూ.3కోట్లు	రూ.1.22కోట్లు	42	27	15
2022-23	రూ.3కోట్లు	రూ.7.40లక్షలు	32	01	31

వడ్డె ఓబన్న ఖ్యాతి చిరస్మరణీయం



కలెక్టరేట్‌లో ఓబన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

- రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్‌రావు

భువనగిరి అర్బన్, జనవరి 11: స్వాతంత్ర పోరాట యోధుడు వడ్డె ఓబన్న ఖ్యాతి చిరస్మరణీయమని రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. కలెక్టరేట్‌లో గురువారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఓబన్న 217వ జయంతి సందర్భంగా ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరోచితంగా పోరాడిన వడ్డె ఓబన్న గొప్ప ఆదర్శమూర్తి అని కొనియాడారు. కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో పి.అమరేందర్, బీసీ సంక్షేమ అధికారి పి.యాదయ్య, కలెక్టరేట్ ఏవో సి.జగన్, ఎస్సీ సంక్షేమ అధికారి శ్యాంసుందర్, పౌరసరఫరాల మేనేజర్ గోపికృష్ణ, కుల సంఘ నాయకులు, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు బొంత సుధాకర్, గౌరవాధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, నాయకులు గండికోట హరికృష్ణ, శ్రీను, నరేష్ పాల్గొన్నారు.

పెండింగ్ పనులను పూర్తి చేయాలి

- సమీక్షా సమావేశంలో జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి

భువనగిరి రూరల్, జనవరి 11: అసంపూర్తిగా నిలిచిన నిర్మాణ పనులను సత్వరమే పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి సూచించారు. గురువారం జడ్పీ కార్యాలయంలో పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులతో జడ్పీ నిధుల నుంచి మంజూరైన వివిధ నిర్మాణ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ ఫైనాన్స్ నిధులు, స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ నిధులతో మంజూరైన పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులు, ప్రగతిలో ఉన్న పనులపై దృష్టి సారించి వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈవో చలమల కృష్ణారెడ్డి, డిప్యూటీ సీఈవో బి.శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ డీఈలు కూరెళ్ల గిరిధర్, బి.హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలతో చెలగాటం

భువనగిరి బైపాస్‌లో రాంగ్‌రూట్‌లో వెళుతున్న ప్రైవేట్ పాఠశాలల బస్సులు



చిన్న నిర్లక్ష్యంతో పెద్ద మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలే ఇందుకు నిదర్శనం. అధికారులు ఓ వైపు రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తుంటే, వాహనదారులు మాత్రం రాంగ్‌రూట్‌లో ప్రయాణం చేస్తూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. భువనగిరి జిల్లా కేంద్రం పరిధిలోని బైపాస్‌లో గురువారం రాత్రి విద్యార్థులతో ఉన్న ఎనిమిది ప్రైవేట్ పాఠశాలల బస్సులు రాంగ్ రూట్లో వెళ్లగా ఎదురుగా వచ్చే వాహనాలకు ఇబ్బందులు కలిగాయి.

(స్టాఫ్ ఫొటోగ్రాఫర్-యాదాద్రి)



రాంగ్‌రూట్‌లో వెళుతున్న పాఠశాల బస్సు

WALK - IN - INTERVIEW

ఆంధ్రజ్యోతి దినపత్రికలో పనిచేయుటకు నిరుద్యోగ యువకులకోసం ఈ క్రింది ఉద్యోగ అవకాశాలు కలవు. కాబట్టి అర్హత కలవారు ఇంటర్వ్యూలకు హాజరుకాగలరు.

ఆంధ్రజ్యోతి

డివిజన్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ (SR's)

యాదాద్రి భువనగిరి జిల్లాలో

అభ్యర్థి తన డివిజన్ పరిధిలోని ఏజెంట్లను, సేల్స్ టీమ్స్‌ను కో-ఆర్డినేషన్ చేస్తూ మంచి రిజల్ట్ వచ్చేవిధంగా పని చేయవలసి ఉంటుంది. అభ్యర్థి కనీస అర్హతఇంటర్ మరియు సేల్స్ రంగంపై ఆసక్తి కలిగి ఉండవలెను. **అర్హత, అనుభవాన్ని బట్టి వేతనం నిర్ణయించబడును.** పై అర్హతలు గల అభ్యర్థులు ఇంటర్వ్యూకు హజరుకాగలరు

ఇంటర్వ్యూ తేది: 13-01-2024 ఉ॥ 10:00 నుండి మ॥ 2 గంటలు వరకు

ఇంటర్వ్యూ స్థలము : సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి కార్యాలయం,
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వేనెం. 1617,
అద్దంకి బైపాస్‌రోడ్, AMRP కెనాల్ వద్ద,
ఆర్జాలబావి గ్రామము, నల్లగొండ.

సెల్: 9985411394

దశదిన కర్మ



కీ॥శే॥ శ్రీ బోగాది అంజిరెడ్డి గారు

జననం: 17-01-1955 మరణం: 03-01-2024

శ్రీ. బోగాది అంజిరెడ్డి గారు పరమపదించినారని చింతించుచున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తూ .... !

శోకతప్త హృదయాలతో...

కుమారుడు-కోడలు: బోగాది అచ్యుత్‌రెడ్డి-కీర్తిరెడ్డి

అల్లుళ్ళు-కూతుర్లు: వంగాల వెంకట్‌రెడ్డి-పద్మలత, కోనకోటి గోవిందు-మధులత

మనువడు: సాయివివేక్, మనువరాళ్ళు: ప్రత్యూష, తేజు, లక్కీ, స్వేచ్ఛ, భూమి

మరియు బోగాది కుటుంబ సభ్యులు - బంధుమిత్రులు


కార్యస్థలం :

తేది : 12 – 01 – 2024, శుక్రవారం ఉ॥ 11 గం॥లకు,
మా స్వగృహం ప్లాట్ నెం. 404,
Marks Ashoka Elegance, అగమయ్య నగర్,
చింతలకుంట, హైదరాబాద్ నందు దశదినకర్మ జరుపబడును.

సెల్ : 9949824466

సంక్రాంతి శుభాకాంక్షలతో

నేడే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ (ఒక్క రోజు)
శాంతి 70ఎంఎం ఎ/సి - నారాయణగూడ (ఒక్క రోజు)

విశ్వనాథ్ - కూకట్‌పల్లి	కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
భ్రమరాంబ - కూకట్‌పల్లి	రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోవ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్- అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లిఖార్జున 70 ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోవ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్- అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోవ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్- అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

ఘనంగా లక్షపుష్పార్చన



లక్షపుష్పార్చన వేడుక

నార్కట్‌పల్లి, జనవరి 11: నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని ప్రసిద్ధ శైవక్షేత్రమైన చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో అమావాస్య తిథిని పురస్కరించుకుని గురువారం రాత్రి లక్షపుష్పార్చన వేడుకను ఘనంగా నిర్వహించారు. స్వామిని దర్శించుకుని గుట్టపై నిద్ర చేసేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. తొలత పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను ప్రధానాలయం నుంచి మంటపం వరకు భక్తుల శివన్నామస్మరణల మధ్య పల్లకిసేవతో తీసుకువచ్చారు. అనంతరం ఆలయ ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, సహార్చకులు సురేశ్‌శర్మ, శ్రీకాంత్‌శర్మ వేదపండితుల మంత్రోచ్ఛారణలు, సన్నాయి వాయిద్యాల మధ్య స్వామి వారి లక్ష పుష్పార్చన వేడుకను ఆద్యంతం కన్నుల పండువగా నిర్వహించారు. పార్వతీ పరమేశ్వరుల చెంత పూజలందుకున్న పుష్పాలను పవిత్రంగా భావించిన భక్తులు వాటిని తీసుకునేందుకు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో సిరికొండ నవీన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

తండ్రిని చంపిన కుమారుడికి జీవితఖైదు

సూర్యాపేటలీగల్, జనవరి 11: తండ్రిని చంపిన కుమారుడికి జీవిత ఖైదు విధిస్తూ సూర్యాపేట ప్రిన్సిపల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజగోపాల్ గురువారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తెలిపిన వివరాల ప్రకారం... సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలంలోని జమ్మాకుంట తండాకు చెందిన నూనావత్ స్వామి తన భార్యతో వివాహేతర సంబంధం ఉందని అనుమానంతో 2020 మార్చి 28వ తేదీన మధ్యాహ్న సమయంలో నిద్రిస్తున్న తండ్రి నూనావత్ బిక్యా(70)ను మంచం పట్టెతో తలపై కొట్టాడు. తీవ్రంగా గాయపడిన బిక్యాను ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. బిక్యా మరో కుమారుడు నూనావత్ పాండు ఫిర్యాదు మేరకు పెన్‌పహాడ్ పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి సూర్యాపేట సీఐ విఠల్ రెడ్డి, ఎస్ఐ. రంజిత్‌రెడ్డి అభియోగ పత్రం దాఖలు చేశారు. 10 మంది సాక్షులను విచారించిన కోర్టు నిందితుడు నునావత్ స్వామికి జీవితఖైదు, రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పింది. గతంలో నిందితుడు స్వామికి భార్యను హత్యచేసిన కేసులో జీవితఖైదు విధించారు. ప్రాసిక్యూషన్ తరుఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపల్లి లింగయ్య వాదించారు.

సీఎం పీఆర్‌వోగా శ్రీధర్ నియామకం



శ్రీధర్

ఆలేరు రూరల్, జనవరి 11: యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాకకు చెందిన మామిడాల శ్రీధర్‌ను సీఎం పీఆర్‌వోగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని కొలనుపాకకు చెందిన శ్రీధర్ గతంలో ఆయన రేవంత్‌రెడ్డి వద్ద పీఏగా పనిచేశారు. కాంగ్రెస్ విజయం సాధించి రేవంత్‌రెడ్డి సీఎం కావడంతో శ్రీధర్‌ను తన పీఆర్‌వోగా నియమించుకున్నారు. తమ గ్రామానికి చెందిన శ్రీధర్ సీఎం పీఆర్‌వోగా నియామకం కావడం పట్ల కొలనుపాక సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు హర్షం ప్రకటించారు.

నాగార్జునసాగర్‌లో కరోనా కలకలం

● *22 మందికి నిర్ధారణ పరీక్షలు.. ఒకరికి పాజిటివ్*

నాగార్జునసాగర్, జనవరి 11: ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌లో రెండేళ్ల తర్వాత కరోనా కలకలం సృష్టించింది. గురువారం స్థానిక కమలానెహ్రూ ఏరియా ఆసుపత్రిలో 22మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా ఓ మహిళకు పాజిటివ్‌గా నమోదైనట్లు ఆసుపత్రి సీఎంవో డాక్టర్ భానుప్రసాద్‌నాయక్ తెలిపారు. ఆమెకు కరోనా కిట్ అందజేసి హోం క్వారంటైన్‌లో ఉండాలని సూచించినట్లు చెప్పారు. వాతావరణంలో ఏర్పడిన మార్పుల ఫలితంగా జలుబు, జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నవారి సంఖ్య గత వారం రోజులుగా పెరిగింది. దీనికి తోడు ఇతర ప్రాంతాల నుంచి సాగర్‌కు పర్యాటకుల సంఖ్య పెరగడంతో కరోనా లక్షణాలున్నవారు స్వచ్ఛందంగా పరీక్ష చేయించుకోగా మళ్లీ కరోనా కలకలం రేపింది.



PVR INOX	CYBERABAD INORBIT MALL - CYBERABAD | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | RK MALL - BANJARA HILLS | ATRIUM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | S2 CINEMAS - MALLAPUR | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | ASHOKA - KUKATPALLI
Cinepolis	LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL
AMB	AMB CINEMAS GACHHIBOWLI
	PRASADS MULTIPLEX NTR GARDENS
MIRAJ CINEMAS	SHALINI SIVANI - DSKN | BALANAGAR | CHNADRA NAGAR | MIYAPUR | MALKAJGIRI
ASIAN	CINE PLANET - KOMPALLY | CINE SQUARE - UPPAL | CINEPRIDE SHASHIKALA - MOOSAPET | M CUBE MALL - ATTAPUR | MUKTA CINEMAS A2 MJR CINEMAS - NARAPALLI
MOVIE TIME	GACHHIBOWLI | AMEERPET
	AAA CINEMAS AMEERPET
TIVOLI	SECUNDERABAD
MOVIE MAX	AMR MALL - MOULALI

PVR S2 CINEMAS {Warangal} | ASIAN SRIDEVI {Hanamkonda, Warangal} | ASIAN USHA PRASAD {Nizamabad} | PVR VENU MALL {Nizamabad} | MUKTA A2 CINEMAS SRINIVASA {Karimnagar} | PVR CINEMAS {Armoor}.

ఇటు రద్దీ.. అటు అప్రమత్తత

- సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్తున్న ప్రజలు
- సమాచారం ఇవ్వాలని పోలీసుల సూచన



ఇంటికి పయనం

చౌటుప్పల్ టౌన్, జనవరి 11: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని 65వ నంబరు జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం నుంచి వాహనాల రద్దీ పెరిగింది. హైదరాబాద్‌లోని ఆంధ్ర ప్రాంతానికి చెందిన ప్రజలు సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు పయనమయ్యారు. దీంతో పట్టణంలోని జాతీయ రహదారిపై వాహనాల రద్దీ పెరిగింది. జాతీయ రహదారిపై ఉన్న జంక్షన్ల వద్ద పాదచారులతో పాటు ద్విచక్రవాహనదారులు రోడ్డు దాటేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జంక్షన్ల వద్ద వాహనాలను నియంత్రించేందుకు ట్రాఫిక్ పోలీసులను అదనంగా నియమించారు.



నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి బస్టాండ్ వద్ద బస్సుల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు

సొంతూళ్లకు విద్యార్థులు

సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు ఇంటిబాట పట్టారు. ప్రభుత్వ బాలికల గురుకుల విద్యాలయం, కస్తూర్బా విద్యాలయం, మోడల్ స్కూల్ తదితర విద్యా సంస్థలకు చెందిన సుమారు వెయ్యి మంది విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి సొంతూళ్లకు పయనమయ్యారు. ఈ నెల 12నుంచి 17 వరకు సెలవులు ఉండగా, 18న విద్యాలయాలు పునఃప్రారంభం కానున్నాయి. జాతీయ రహదారిపై వెలుతున్న బస్సుల్లో ప్రయాణికులు కిక్కిరిసి ఉండడంతో విద్యార్థులు గంటల తరబడి వేచి ఉన్నారు. ప్రైవేట్ వాహనదారులు చార్జీలు పెంచి ప్రయాణికులను నిలువు దోపిడీ చేశారు.



భువనగిరిలో సీటు కోసం కుస్తీ

ఉప్పల్‌లో తాత్కాలికంగా బస్టాప్‌ల మార్పు

భువనగిరి టౌన్: సంక్రాంతి రద్దీని పురస్కరించుకొని హైదరాబాద్ ఉప్పల్ వద్ద బస్‌స్టాప్‌లను తాత్కాలికంగా మార్చినట్లు ఆర్టీసీ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉప్పల్ నుంచి యాదగిరిగుట్ట, తొర్రూరు వైపు వెళ్లే బస్సులు ఉప్పల్‌లోని ప్రస్తుత బస్‌స్టాప్‌లో బదులు లిటిల్ ఫ్లవర్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాప్‌లో ఆగుతాయని తెలిపారు. ఈ మార్గాల్లో ఉప్పల్ వరకు ప్రయాణించే బస్సులు కూడా అక్కడి నుంచి తిరుగు ప్రయాణం ఉంటుందని పేర్కొన్నారు. వరంగల్ వైపు వెళ్లే బస్సులు మాత్రం ప్రస్తుతం బస్టాప్‌లోనే ఆగుతాయని తెలిపారు. పండుగ రద్దీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాల నేపథ్యంలో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో బస్టాప్‌ల మార్పులు చేసినట్లు అధికారులు తెలిపారు. మారిన బస్టాప్‌లతో ప్రయాణికులు అయోమయానికి గురి కావొద్దని సూచించారు.



చౌటుప్పల్‌లో బస్సుల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు



భువనగిరిలో బస్సు ఎక్కేందుకు పోటీపడుతున్న ప్రయాణికులు



భువనగిరిలో పాఠశాల నుంచి ఇళ్లకు బయలుదేరిన విద్యార్థులు

ఇంట్లో నగలు, నగదు దాచి ఊర్లకు వెళ్లొద్దు

చిట్యాల రూరల్: సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లే వారు జాగ్రత్తలు తీసుకోవాలని నార్కట్‌పల్లి సీఐ టి. మహేష్ సూచించారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడులో గురువారం చిట్యాల ఎస్ఐ ఇరుగు రవితో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఇంట్లో విలువైన వస్తువులు ఉంచవద్దని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని సూచించారు. బీరువా తాళాలను ఇంట్లో పెట్టకుండా తీసుకెళ్లాలని సూచించారు. బంగారం, నగలు, నగదును ఇంట్లోని బీరువాల్లో ఉంచి ఊర్లకు వెళ్లొద్దని బ్యాంకు లాకర్లలో దాచుకోవాలని, లేనిపక్షంలో తమ వెంట తీసుకెళ్తే జాగ్రత్తగా ఉంటాయన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కూడా సమాచారాన్ని ఇవ్వాలన్నారు. ఇంటి చిరునామా, ఫోన్ నెంబరు చెబితే ఆ ఇళ్లపై నిఘా ఉంచుతామని పేర్కొన్నారు. ఇంట్లో లైట్లు వేసి ఉంచాలని, టైమర్‌తో కూడిన లైట్లను ఏర్పాటు చేసుకోవాలని సెక్యూరిటీ అలారమ్‌లు, హోం సెక్యూరిటీ సిస్టంలు మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయని వాటిని ఏర్పాటు చేసుకుంటే రక్షణగా ఉంటుందని వారు పేర్కొన్నారు.

ప్రజలకు పోలీసుల సూచనలు



భువనగిరిలో ఆటో ద్వారా ప్రచారం చేస్తున్న పట్టణ ఇన్‌స్పెక్టర్ సుధీర్‌కృష్ణ

భువనగిరి టౌన్: పండుగల కోసం ఊర్లకు వెళ్లే వారి కోసం పోలీసులు పలు సూచనలు చేస్తున్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండానే ఊర్లకు వెళ్లొద్దని సూచిస్తున్నారు. దొంగలు సంబంధిత ఇళ్లను టార్గెట్ చేసే ప్రమాదం ఉంటుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో దొంగతనాల నివారణకు, చోరీ జరిగితే నష్ట శాతాన్ని తగ్గించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులు విస్తృత ప్రచారం చేపట్టారు. ఆటోలు, తదితర వాహనాలకు మైక్‌లు బిగించి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాలో హెచ్చరికల పోస్టులను పెడుతున్నారు. ఆర్థిక స్థోమత ఉన్నవారు ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు బిగించుకుంటే మరింత మంచిదని భువనగిరి పట్టణ పోలీసులు సూచిస్తున్నారు.

- ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లేవారు విలువైన వస్తువులు, నగదు ఇంట్లో పెట్టవద్దు. బ్యాంక్ లాకర్, లేదా భద్రంగా ఉన్నచోట దాచుకోవాలి.
- ఇంటి ముందు ద్వారానికి సెంట్రల్ లాక్ వేసి వెలుపలి నుంచి గడియ పెట్టవద్దు.
- ఇంటికి తాళం వేసి వెళ్లేటప్పుడు తాళం కనిపించకుండా డోర్ కర్టన్ వేయాలి.
- ఇంట్లో మనుషులు ఉన్నారని తలపించేలా ఇంటి ముందు, తలుపు ముందు చెప్పులు ఉంచాలి. ముందు గదిలో లైట్ వేసి ఉంచాలి.
- తాము ఊరికి వెళ్లే ముందే పేపర్ బాయ్, పాలు పోసే వాళ్లను కొరియర్, డెలివరీ బాయ్స్, కేబుల్ ఆపరేటర్లు, నీటి క్యాన్ల పంపిణీ దారులను అప్రమత్తం చేసి ఇంటికి రావద్దని చెప్పాలి.
- ఊరికి వెళ్లే ముందు తప్పనిసరిగా తమ నమ్మకస్తులకు, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
- వాకిలి ఊడ్చే, ముగ్గులు వేసే, సమయంలో మెడలో బంగారు ఆభరణాలు ధరించవద్దు.
- అపరిచితులను ఇంట్లోకి రానివ్వొద్దు. వచ్చిన వ్యక్తులను గుర్తించగలిగితేనే డోరు తీయాలి. వీలైతే ఫోన్ ద్వారానే మాట్లాడి వెనక్కి పంపించాలి.
- తాము వెళ్లిన ఊరు కార్యక్రమాల ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయకూడదు.
- అనుమానాస్పద వ్యక్తులపై 100 టోల్ ఫ్రీ నెంబర్, పోలీస్ కంట్రోల్ రూం 8712662666, వాట్సాప్ నెంబర్ 8712662111కు డయల్ చేయాలి.

ముందు జాగ్రత్తలతో దొంగతనాలు అరికట్టొచ్చు



పండుగలు, ఇతర కార్యక్రమాల కోసం ఊర్లకు వెళ్లే వారు ముందు జాగ్రత్తలు తీసుకుంటే దొంగతనాలను నివారించవచ్చు. ఊరికి వెళ్తున్నట్లు సన్నిహితులకు మినహా ఎవరికీ చెప్పొద్దు. ఇళ్లలో పెద్ద మొత్తంలో నగదు బంగారం, తదితర విలువైన ఆభరణాలు ఉంచకూడదు. అధిక రోజులు ఊర్లలో ఉండాల్సి వస్తే తప్పనిసరిగా పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వాలి. సీసీ కెమెరాలు బిగించుకున్నవారు తమ సెల్‌ఫోన్లను తరుచుగా పరిశీలించుకోవాలి.

- ఎస్. సుధీర్‌కృష్ణ, భువనగిరి పట్టణ ఇన్‌స్పెక్టర్.

యాదగిరిక్షేత్రంలో శాస్త్రోక్తంగా నీరాటోత్సవాలు

ఆలయ తిరువీధుల్లో స్వామివారి సేవ

యాదగిరిగుట్ట, జనవరి 11: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో గురువారం ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆండాళ్ అమ్మవారి నీరాటోత్సవాలు, స్వామికి నిత్య పూజలు ఆగమ శాస్త్రరీతిలో వైభవంగా కొనసాగాయి. ప్రభాతవేళ సుప్రభాతంతో స్వామిని మేల్కొలిపిన అర్చకులు పంచామృతాలతో స్వయంభువులను అభిషేకించి తులసీదళాలతో అర్చించారు. ప్రధానాలయ ఉత్తర దిశలోని మొదటి ప్రాకార మండపంలో ఆండాళ్ అమ్మవారిని ఆరాధిస్తూ తిరుప్పావై పాశుర పఠనం చేశారు. హోమం, నిత్య తిరుకల్యాణోత్సవాలను నిర్వహించిన అర్చకులు ఆండాళ్ అమ్మవారిని పెళ్లి కూతురుగా, లక్ష్మీనృసింహుడిని రంగనాథుడిగా అలంకరించి తిరువీధి సేవోత్సవం నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గోదాదేవిని పెళ్లికూతురుగా అలంకరించి శ్రీరంగనాథుడిని చేరుకునే ఘట్టాలను యాదగిరిక్షేత్రంలో ఐదు రోజులపాటు నిర్వహిస్తారు. గోదా కల్యాణోత్సవంతో నీరాటోత్సవాలు పరిసమాప్తమవుతాయి. ధనుర్మా సపర్వాల్లో భాగంగా ఈ నెల 14వ తేదీ రాత్రి 7గంటలకు గోదా కల్యాణం, 15న మధ్యాహ్నం ఒడి బియ్యం సమర్పణ ఘట్టాలు కొనసాగనున్నాయి.



లక్ష్మీనృసింహుల తిరుకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



సేవలను తిరువీధుల్లో ఊరేగిస్తున్న అర్చకులు

మార్చి 11 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

ఏక శిఖరవాసుడు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వార్షిక తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలకు మార్చి 11న ఉదయం స్వస్తి పుణ్యాహవాచనం, విశ్వక్సేన పూజలతో సంప్రదాయరీతిలో శ్రీకారం చుట్టనున్నారు. మార్చి 12న ధ్వజారోహణం, 17న స్వామి అమ్మవార్ల ఎదుర్కోలు మహోత్సవం, 18న బ్రహ్మోత్సవ తిరుకల్యాణోత్సవం, 19న దివ్య విమాన రథోత్సవం, 20న చక్రతీర్థం, మహాపూర్ణాహుతి, 21న అష్టోత్తర శతఘటాభిషేక పూజలతో వార్షిక తిరుకల్యాణోత్సవ బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమవుతాయి.

చికిత్సపొందుతూ బాలుడు మృతి

ఆత్మకూరు(ఎం) జనవరి 11: చికిత్సపొందుతూ బాలుడు మృతిచెందాడు. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలో జరిగింది. ఎస్ఐ డి. నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వినయ్, సరస్వతీ దంపతులు తమ ముగ్గురు పిల్లలతో కలిసి మండలంలోని కొరటికల్ గ్రామ శివారులోని ఇటుక బట్టీల్లో పనిచేసేందుకు రెండు నెలల క్రితం వచ్చారు. వారి చిన్న కుమారుడు వికాంత్(4) గత శనివారం ఆడుకుంటూ కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందాడు. గురువారం వికాంత్ తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్యకు కారకుల రిమాండ్



కేసు వివరాలు వెల్లడిస్తున్న సీఐ సత్యనారాయణ

మాడ్గులపల్లి, జనవరి 11: వ్యక్తి ఆత్మహత్యకు కారణమైన వారిని పోలీసులు అదుపులోకి రిమాండ్‌కు పంపారు. మిర్యాలగూడ రూరల్ సీఐ సత్యనారాయణ గురువారం తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని గోగువారిగూడెం గ్రామానికి చెందిన సాధినేని గోవిందరావు(32)కు మిర్యాలగూడలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన శ్రీవిద్యతో 2022లో వివాహం జరిగింది. అప్పటి నుంచి గోవిందరావు అత్తగారింటి వద్ద ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. భార్య, అత్త మామలు, బామ్మర్దితో తరుచూ గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో 2023 డిసెంబరు 28న పెద్దదేవులపల్లి గ్రామ శివారులోని పొలంలో పనిచేస్తుండగా భార్య శ్రీవిద్య, మామ యలమంద, అత్త లలిత, బామ్మర్ది వీరకృష్ణలు గోవింద రావుతో గొడవపడి కర్రలతో దాడి చేసి దూషించారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన గోవిందరావు అక్కడే ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. బాధితుడిని మిర్యాలగూడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్సపొం దుతూ మృతిచెందాడు. గోవిందరావు అన్న సాధినేని సైదారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. చల్లా యల మంద, చల్లా అనిత, చల్లా వీరకృష్ణ, సాధినేని శ్రీవిద్యలను మిర్యాలగూడలోని ఇందిరమ్మకాలనీలో అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం మిర్యాలగూడ కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.

శ్రీనివాసపురంలో యువతి అదృశ్యం

హుజూర్‌నగర్, జనవరి 11: సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండల పరిధిలోని శ్రీనివాసపురంలో యువతి అదృశ్యమైంది. ఏఎస్ఐ లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గోసుల లింగయ్య చిన్నకుమార్తె మహాలక్ష్మీ(22) ఈ నెల 10వ తేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి నుంచి వెళ్లిపోయింది. కుటుంబసభ్యులు వ్యవసాయ పనులకు వెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చేసరికి మహాలక్ష్మీ ఇంట్లో కనిపించకపోవడంతో బంధువుల ఇళ్లలో ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో మహాలక్ష్మీ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

14 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

గరిడేపల్లి, జనవరి 11: సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెంలో నిల్వ ఉంచిన 14 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ పి. వెంకటరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన ముత్యాల కృష్ణమూర్తి ఇంట్లో పీడీఎస్ బియ్యం నిల్వ చేసినట్లు అందిన సమాచారం మేరకు ఆ ఇంటిపై పోలీసులు దాడి చేశారు. ఇంట్లో ఉన్న 14 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ముత్యాల కిష్టమూర్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడిలో సిబ్బంది శ్రీకాంత్, జుబేర్‌పాషా పాల్గొన్నారు.

మోటర్లు ధ్వంసం చేసిన 11మందిపై కేసు

మఠంపల్లి, జనవరి 11: సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని పెదవీడు గ్రామంలోని పొలంలో ఉన్న మోటర్లను ధ్వంసం చేసిన 11మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ సీహెచ్. బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెదవీడు రెవెన్యూ పరిధిలో గల సర్వే నంబర్ 540లో అమరేశ్వరి సిమెంట్ పరిశ్రమ సమీపంలో రామచంద్రాపురంతండా సర్పంచ్ రూపావత్ కృష్ణనాయక్‌కు చెందిన మూడు ఎకరాల్లో వరి పొలం సాగు చేస్తున్నాడు. పెదవీడు గ్రామానికి చెందిన సయ్యద్ కరీంతో పాటు అతని అనుచరులు మరో 10మంది పొలంలో ప్రవేశించి రెండు వ్యవసాయ మోటర్లు, పైపులను ధ్వంసం చేశారు. సర్పంచ్ కృష్ణనాయక్ తల్లి భారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలి

- యాదాద్రిభువనగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్యాంసుందర్‌రావు



చర్లగూడెం రిజర్వాయర్ కట్ట పనులు పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

మర్రిగూడ, జనవరి 11: చర్లగూడెం రిజర్వాయర్‌లో ముంపునకు గురైన బాధిత భూ నిర్వాసితులకు మల్లన్నసాగర్ తరహాలోనే నష్టపరిహారం చెల్లించి రిజర్వాయర్ పనులు ప్రారంభించాలని యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పీవీ. శ్యాంసుందర్‌రావు డిమాండ్ చేశారు. డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని చర్లగూడెం ప్రాజెక్టు కట్ట పనులను గురువారం బీజేపీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి, అసమర్థతతో రిజర్వాయర్ పనులు తొమ్మిది సంవత్సరాలైనా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తి చేయలేదన్నారు. 2015లో చర్లగూడెం శంకుస్థాపన సందర్భంగా రెండు సంవత్సరాల్లోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రాజెక్టు కింద ఉన్న రెండు లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు అందిస్తానని ప్రజలకు ఇచ్చిన హామీ పూర్తిగా విఫలమైందన్నారు. అదేవిధంగా శంకుస్థాపన సందర్భంగా చర్లగూడెం రిజర్వాయర్‌లో ముంపునకు గురైన భూనిర్వాసితులకు ముంపు గ్రామాల బాధిత నిర్వాసితులకు ఇంటికో ఉద్యోగంతో పాటు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, నష్ట భూపరిహారం, పునరావసం కల్పిస్తానని చెప్పినా నర్సిరెడ్డిగూడెం, చర్లగూడెం, వెంకేపల్లి, వెంకేపల్లి తండాల్లోని కొంతమంది అర్హులైన బాధితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ పరిహారం అందివ్వలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మి అధికారం చేతులో పెట్టారని సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి 2013 భూసేకరణ చట్టం ప్రకారం మల్లన్నసాగర్ తరహాలోనే త్వరగా నష్టపరిహారం ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీతో పాటు పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఈ ప్రాజెక్టును పరిశీలించి భూ నిర్వాసితులకు పరిహారం అందేవిధంగా చూసి త్వరగా పనులు పూర్తి అయ్యేలా చొరవ తీసుకోవాలని కోరారు. అంతకు ముందు రిజర్వాయర్‌లో భూములు, ఇళ్లు కోల్పోయిన బాధితుల సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శివన్నగూడ సర్పంచ్ చిట్యాల సబిత యాదగిరిరెడ్డి, బీజేపీ నాయకులు దాసరి మల్లేష్, కర్నాటి ధనుంజయ్‌రెడ్డి, పిట్టల అశోక్, పిట్టల శ్రీనివాస్, యాస అమరేందర్‌రెడ్డి, రాజేందర్‌నాయక్, రాజు, పరమేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో నాలుగు గేదెలు మృతి

అర్వపల్లి, జనవరి 11: విద్యుదాఘాతంతో నాలుగు గేదెలు మృతిచెందాయి. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలం కొత్తగూడెం గ్రామంలో గురువారం జరిగింది. గ్రామానికి చెందిన మేడిపల్లి చిన్ననర్సయ్య, శీలం నగేష్, తాడూరి మల్లయ్య, గడ్డ అచ్చాలుకు చెందిన పాడి గేదెలు మూసీ పరివాహక ప్రాంతంలో వ్యవసాయ పొలంలో మేస్తుండగా విద్యుత్ తీగలు తగిలి నాలుగు అక్కడికక్కడే మృతిచెందాయి. గేదెల విలువ సుమారు రూ.2లక్షల ఉంటుందని బాధితులు తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరారు.

పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి

మోటకొండూరు, జనవరి 11: గ్రామాలను పరిశుభ్రం చేసే పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 29న హైదరాబాద్ నిర్వహించే పోరుగర్జన కరపత్రాన్ని యాదాద్రిభువనగిరి జిల్లా మోటకొండూరు మండలకేంద్రంలో పారిశుధ్య కార్మికులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు సంవత్సరాలుగా గ్రామాల్లోని రోడ్లను ఊడ్చి, వ్యర్థాలను ఎత్తిపోసి చాలీచాలని జీతాలతో బతుకుతున్నారన్నారు. అన్ని ఉద్యోగాలకు ఇతర కులాల వారు పోటీ పడతారు కానీ, గ్రామాలను శుభ్రం చేసే వద్ద దళితులు మాత్రమే ఉంటారని తెలిపారు. కారోనా కష్టకాలంలో తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా డాక్టర్లు, వైద్యసిబ్బందితో సమానంగా పారిశుధ్య కార్మికులు సేవాలు అందించాని గుర్తుచేశారు. ఫిబ్రవరి 29న హైదరాబాద్‌లో నిర్వహించే పోరుగర్జన కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు కొల్లూరి మొగులయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది చంద్రమ్మ, ఎల్లమ్మ, యాదమ్మ, అరుణ, లలిత, వీరమ్మ, ఉపేంద్ర, బుగ్గ శ్రీశైలం, బోగారం వీరస్వామి, వంగపల్లి దయాకర్, బోగారం భిక్షపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్

మద్యం మత్తులో బావిలోకి జారిపడి వ్యక్తి మృతి

మిర్యాలగూడ అర్బన్, జనవరి 11: మద్యం మత్తులో సెల్‌ఫోన్ కోసం వెతుకులాడుతూ సమీపంలోని ఊటబావిలోపడి వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని జప్తీరప్పగూడెం గ్రామంలో బుధవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కుంటిగొర్ల రమేష్(40) గ్రామశివారులోని ఓ పడావుపడ్డ ఊటబావి ఒడ్డున కూర్చొని మద్యం సేవిస్తున్నాడు. ఇదే సమయంలో ఫోన్‌కాల్ రావడంతో మాట్లాడి పక్కనే పెట్టుకున్న సెల్‌ఫోన్ కనిపించకపోవడంతో వెతుకులాడే క్రమంలో ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న బావిలోకి జారిపడి మృత్యువాతపడ్డాడు. బావి పక్కనుంచి వ్యవసాయ పొలాల వద్దకు వెళ్తున్న కొందరు రైతులకు బావినీటిలో తేలాడుతున్న మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో రూరల్ సీఐ సత్యనారాయణ సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతుడు గ్రామానికి చెందిన రమేష్‌గా గుర్తించారు. మృతదేహాన్ని స్థానికుల సహాయంలో బావిలో నుంచి బయటకు తీసి పోస్టు మార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. రమేష్‌కు భార్య, ఆరేళ్ల కుమార్తె ఉన్నారు. భార్య సంధ్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ నర్సింహులు తెలిపారు.

ప్రయాణికుడిపై అద్దెబస్సు డ్రైవర్ దాడి

మిర్యాలగూడ అర్బన్, జనవరి 11: బస్సు ఎక్కేందుకు యత్నంచిన ఓ ప్రయాణికుడిపై అద్దెబస్సు డ్రైవర్ దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్‌లో గురువారం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ ఆర్టీసీ డిపో నుంచి టీఎస్05వీఏ 5193నెంబరుగల ఆర్టీసీ అద్దెబస్సు నల్లగొండకు బయలు దేరింది. పగిళ్ల వెంకన్న అనే వ్యక్తి తన స్వస్థలమైన నల్లగొండకు చేరుకునేందుకు పల్లెవెలుగు బస్సు ఎక్కి డ్రైవర్ వెనుక క్యాబిన్‌లో నిలుచునేందుకు ప్రయత్నించగా బస్సు డ్రైవర్ ఎస్‌కె. రజాక్ వాగ్వాదానికి దిగాడు. దీంతో ప్రయాణికుడు వెంకన్నతో బస్సు డ్రైవర్ ఘర్షణపడి కర్రతో దాడిచేశాడు దీంతో ప్రయాణికుడు వెంకన్న ముఖం భాగంలో గాయాలయ్యాయి. బాధిత ప్రయాణికుడు ఆర్టీసీ డీఎం తోపాటు స్థానిక టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ నర్సింహారావు తెలిపారు.

తాటిచెట్టుపైనుంచి జారిపడి

గీతకార్మికుడికి గాయాలు

మిర్యాలగూడ అర్బన్, జనవరి 11: తాటిచెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు జారిపడి గీతకార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో గురువారం జరిగింది. రూరల్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన గీత కార్మికుడు నర్సింగుల సోమయ్య ఉదయం తాటిచెట్టు ఎక్కేందుకు ప్రయత్నించగా ప్రమాదవశాత్తు జారి కింద పడ్డాడు. దీంతో సోమయ్య తలభాగంలో గాయాలయ్యాయి.

దవడ ఎములకలు విరిగిపోగా కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు చికిత్స నిర్వహిస్తున్నారు. గీతకార్మికుడి ఆరోగ్యపరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు ఆస్పత్రి వైద్యులు తెలిపారు.

మత్స్యగిరీశుడి హుండీ ఆదాయం రూ.11.84లక్షలు

వలిగొండ, జనవరి 11: మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం గుట్టపైన అధికారుల పర్యవేక్షణలో గురువారం హుండీని లెక్కించారు. మూడు నెలల 14 రోజులకు రూ.11,84,898 ఆదాయం సమకూరిందని దేవస్థానం ఈవో మోహన్ బాబు తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ భువనగిరి డివిజన్ పరిశీలకులు సుమతి, కెనరా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్లు వీరేందర్‌రెడ్డి, లాల్ నాయక్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి దివీస్ చేయూత అభినందనీయం



స్కూల్ బ్యాగులు అందజేస్తున్న సర్పంచ్ యాదగిరి

చౌటుప్పల్ రూరల్, జనవరి 11: విద్యాభివృద్ధికి దివీస్ అందజేస్తున్న చేయూత అభినందనీయమని దండుమల్కాపురం సర్పంచ్ వెల్వర్తి యాదగిరి అన్నారు. మండల పరిధిలోని దండుమల్కాపురం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దివీస్ ల్యాబోరేటరీస్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, పాదరక్షలు అందజేశారు. విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, ఎస్ఎమ్‌సీ చైర్మన్ జంగయ్య, ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి, శ్రీనివాస్, దివీస్ ప్రతినిధులు సీఎస్ఆర్ ఇన్‌చార్జి వెంకటరాజు, సాయికృష్ణ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

వలిగొండ, జనవరి 11: వలిగొండ పట్టణంలో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు శ్రీశైలంరెడ్డి, వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల తహసీల్దార్‌కు సీపీఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 37 గ్రామ పంచాయతీలతో జిల్లాలోని పెద్ద మండలం వలిగొండ అని అన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతులకు గురైనప్పుడు ఈ ప్రాంత రైతు లు రామన్నపేట, భువనగిరి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రిపేరు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో నాయకులు ముత్యాలు, శ్రీనివాస్, కిష్టయ్య, నర్సింహ, బాలయ్య పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

బొమ్మలరామారం, జనవరి 11: మండల కేంద్రంలోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్‌లో ఆరో తరగతిలోని 100 సీట్లకు, ఏడో తరగతి నుంచి 10వ తరగతిలో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఉంటుందని, ఈ నెల 22వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

27న ఆలేరు మునిసిపల్ చైర్మన్‌పై అవిశ్వాస బల నిరూపణ

ఆలేరు రూరల్, జనవరి 11: ఆలేరు మునిసిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్యపై ప్రవేశపెట్టిన అవిశ్వాసంపై బల నిరూపణ చేసుకోవాలని కలెక్టర్ హనుమంత్ కె.జెండగే గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మునిసిపల్ చైర్మన్ శంకరయ్య తీరును నిరసిస్తూ ఆలేరుకు చెందిన 8మంది కౌన్సిలర్లు కలెక్టర్‌కు ఇటీవల అవిశ్వాసం తీర్మానం కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. ఈ విషయమై స్పందించిన కలెక్టర్ అవిశ్వాస తీర్మానం కోరుతున్న కౌన్సిలర్లకు బలనిరూపణ చేసుకోవాలని ఉత్తర్వులను జారీ చేశారు. ఆలేరు మునిసిపల్ చైర్మన్ శంకరయ్యను బలపరుస్తూ గతంలో 8 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు మద్దతు పలుకగా కాంగ్రెస్ నుంచి ఒకరు బీజేపీ నుంచి ఒకరు స్వతంత్ర్య అభ్యర్థి నుంచి మరొక కౌన్సిలర్లు ఉన్నారు. ప్రస్తుతం 12 మంది కౌన్సిలర్లకు గాను 8 మంది కౌన్సిలర్లు అవిశ్వాసం కోరుతున్న వారిలో ఉన్నారు. ఈ నెల 27న జరుగుతున్న అవిశ్వాస తీర్మాణంపై బలనిరూపణ చేసి చైర్మన్‌ను గద్దె దించాలన్న యోచనలో 8 మంది కౌన్సిలర్లు ఉన్నారు.

ఆడపిల్ల ఇంటికి లక్ష్మీదేవి లాంటిది: సీడీపీవో

మోత్కూరు/ రామన్నపేట, జనవరి 11: ఆడపిల్ల జన్మిస్తే ఇంటికి లక్ష్మీదేవి వచ్చిందని భావించాలని మోత్కూరు సీడీపీవో జ్యోత్స్న అన్నారు. బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటీ జన్మోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా మహిళా సాధికారత బృందం మోత్కూరు అంగన్‌వాడి కేంద్రం-1లో గురువారం నిర్వహించిన ఆడపిల్లల తల్లుల సన్మానంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆడపిల్లల పట్ల వివక్ష చూపవద్దని, ఆడ పిల్లలను బాగా చదివించి ఉన్నతులుగా తీర్చిదిద్దాలన్నారు. సన్మానం సందర్భంగా ఆడ పిల్లల కన్న తల్లులకు చీరలు, పిల్లలకు ఫ్రాకులు అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంగమ్మ, డీహెచ్‌ఈడబ్ల్యూ హర్ష, నికిత, అంగన్‌వాడీ టీచర్ సునీత పాల్గొన్నారు. రామన్నపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హేమలత, డీహెచ్‌ఈడబ్ల్యూ బృందం సభ్యులు భార్గవి, సుమలత, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ పథకాలను త్వరగా అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ప్రధానకార్యదర్శి లక్ష్మి

భువనగిరి టౌన్, జనవరి 11: ఎన్నికల్లో గెలుపొందేందుకు దోహదపడిన ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం త్వరగా అమలు చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్‌చేశారు. గురువారం భువనగిరిలో జరిగిన ఐద్వా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆరు గ్యారంటీ పథకాలతోనే అధికారంలోకి వచ్చామనే స్పృహను కాంగ్రెస్ కలిగి ఉండాలన్నారు. అభయహస్తం పథకంలో జమయిన రూ.600కోట్లను మహిళా సంఘాల ఖాతాల్లో వేయాలన్నారు. ఈమేరకు గత ప్రభుత్వం మహిళా సంఘాల బ్యాంక్ ఖాతాల వివరాలను సేకరించినప్పటికీ నిధులను జమచేయడాన్ని విస్మరించిందన్నారు. సమావేశంలో ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అవ్వారి రామేశ్వరి, భట్టుపల్లి అనురాధ, కల్లూరి నాగమణి, బత్తుల జయమ్మ, లక్ష్మి, లావణ్య, సునీత పాల్గొన్నారు.

AJYOTHI CLASSIFIEDS

వధువు కావలెను

★ అమ్మాయి కావలెను. 1వ కోమట్ల అబ్బాయి 35, M.Sc., M.Ed., ప్రైవేటు లెక్చరర్, వ్యవసాయం, 22వేలు, ఆస్తి 30 లక్షలు, నల్లగొండ. సెల్: 9121325068.

AJY_622382

FLAT FOR SALE

★ HAYATHNAGAR : Walkable Distance Vijayawada Highway Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to Move, 2 side 30" Rd. Ph: 9247326642 / 9849801477

AJH-3443

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

4 Lines CLASSIFIED

NLG+SRPT+YGT (3Dist)

210/- Only

Extra Line 45/- Only

For Ads Contact :

NALGONDA DIST 9985413365, 9985413656

SURYAPET DIST 9703618713, 9985401015

YADADRI BHONGIRI DIST 9177572576

సంక్రాంతి సందడి

జిల్లా వ్యాప్తంగా గురువారం పలు పాఠశాలల్లో ముందస్తుగా సంక్రాంతి సంబురాలను నిర్వహించారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. భోగీ మంటల వేశారు. విద్యార్థులపై భోగి పండ్లు పోశారు. శుక్రవారం నుంచి పాఠశాలలకు సెలవులు కావడంతో సంక్రాంతి సంబురాలను ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించారు.



భూదాన్‌పోచంపల్లి క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సంక్రాంతి సంబురాలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



భువనగిరి నవభారత్ కళాశాలలో విద్యార్థుల నృత్యాలు



మోత్కూరులో విద్యార్థుల వేషధారణ



వలిగొండలో భోగి మంటలు



పోచంపల్లి శాంతినికేతన్ స్కూల్‌లో హరిదాసుల వేషధారణలో చిన్నారులు



మోత్కూరు సాయిచైతన్య పాఠశాలల్లో పిల్లలపై భోగిపండ్లు పోస్తున్న ఉపాధ్యాయులు



గుండాలలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు



భువనగిరిలో ముగ్గుల పోటీల్లో యువతులు

చేనేత కుటుంబాలకు అండగా నిలవాలి



ప్రభుత్వ విప్ అయిలయ్యకు వినతిపత్రం అందజేస్తున్న పద్మశాలీలు

ఆలేరు రూరల్, జనవరి 11: చేనేత కార్మికుల కుటుంబాలకు అండగా నిలవాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యను ఆలేరుకు చెందిన పద్మశాలి సంఘం నాయకులు కోరారు. గురువారం యాదగిరిగుట్టలోని ఆయన నివాసంలో గౌరవపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చేనేత మిత్ర వంటి ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూ వారి ఉన్నతికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కందగట్ల నరేందర్, హనుమంత్, దత్తు, శివశంకర్, దూడం మధు, కుమార్, విక్రమ్, కిషోర్ ఉన్నారు. కాగా క్రీడాకారులకు క్రీడా దుస్తులతో పాటు రవాణా ఖర్చులను ఎమ్మెల్యే అయిలయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తుండడం సంతోషకరమన్నారు. ఈ నెల11 నుంచి 14 వరకు సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో జరిగే రాష్ట్ర జూనియర్స్ బాల బాలికల కబడ్డీ పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పీఈటీ పూల నాగయ్య, వాణి, భరత్‌గౌడ్, ప్రకాశ్, కుమార్, సురేందర్, ప్రదీప్, సందీప్, విజయ్‌కుమార్, రాము, సాయి పాల్గొన్నారు.

బుచ్చిదాసు ఆశ్రమంలో సన్మానం

యాదగిరిగుట్ట రూరల్: స్థానిక బుచ్చిదాసు ఆశ్రమంలో గురువారం ఆశ్రమ పీఠాధిపతి శ్రీశంకరానంద స్వామిజీ ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యను పూలమాల శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ ఆశ్రమం పక్కన మురికి కాలువకు మరమ్మతులు చేయించాలని విప్‌ను కోరారు. మురికి కాలువకు మరమ్మతులు చేపడతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు గుండ్లపల్లి భరత్‌గౌడ్, గండయ్య పాల్గొన్నారు.

తప్పులు దొర్లకుండా ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తిచేయాలి



ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి

బొమ్మలరామారం, జనవరి 11: ప్రజా పాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ ప్రక్రియలో ఎలాంటి తప్పులు దొర్లకుండా సకాలంలో ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను ఆయన పరిశీలించారు. 12,334 దరఖాస్తులకు గాను 9464 దరఖాస్తులు ఆన్‌లైన్‌లో ప్రక్రియ పూర్తయినట్లు ఎంపీడీవో సరిత తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, మండల స్పెషల్ ఆఫీసర్ జ్యోతికుమార్, ఎంపీవో పాల్గొన్నారు.

మోత్కూరు మండలంలో ముగిసిన ప్రక్రియ

మోత్కూరు : ఆరు గ్యారంటీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం గత నెల 28 నుంచి ఈ నెల 6 వరకు నిర్వహించిన ప్రజా పాలనలో స్వీకరించిన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు మోత్కూరు మండలంలో గురువారం పూర్తయ్యింది. మండలంలోని 10 గ్రామ పంచాయతీల నుంచి 5634 దరఖాస్తులు వచ్చాయి. స్థానిక ఎంపీడీవో పి.మనోహర్‌రెడ్డి, తహసీల్దార్ డి.రాంప్రసాద్, నియోజవర్గ ప్రత్యేక అధికారి మాన్యానాయక్, మండల ప్రత్యేక అధికారి పి.యాదయ్య ఆన్‌లైన్ నమోదును పర్యవేక్షించారు. కాగా మోత్కూరు మునిసిపాలిటీ లోనూ దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు పూర్తయ్యింది. మునిసిపాలిటీలో 5630 దరఖాస్తులు వచ్చాయి. మునిసిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ ఆన్‌లైన్ నమోదును పర్యవేక్షించారు.

సంక్షిప్త సమాచారం...

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామంలో గత ప్రభుత్వం ఆదేశాల మేరకు సర్వేనంబర్ 65లో 20 ఎకరాలు మెడికల్ కళాశాల కోసం స్థలం కేటాయించారని, అందులో కళాశాల నిర్మాణం చేపట్టకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని సర్పంచ్ కర్రె వెంకటయ్య అన్నారు. మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

భువనగిరి రూరల్: అక్రమంగా ప్రజల నుంచి తక్కువ రేటుకు పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి, కిరాణం షాపులో విక్రయించేందుకు యత్నిస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసి 13.45 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని, టాటా ఏస్ వాహనాన్ని సీజ్ చేసినట్లు భువనగిరి రూరల్ ఎస్ఐ పి.శివనాగప్రసాద్ తెలిపారు. వలిగొండ మండలం టేకులసోమారం గ్రామానికి చెందిన కె.వెంకటేశ్వర్లు పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తుం డగా భువనగిరి మండలంలోని గౌస్‌నగర్ రైతు వేదిక వద్ద ఎస్‌వోటీ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా వాహనంలోని 13.45 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని సీజ్ చేసిన్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుండాల: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మహాత్మాగాంధీ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థల ద్వారా స్పెషల్ ఆర్‌టీవో గంట రవీందర్ స్టడీ మెటీరియల్, పాఠశాలకు ఫ్యాన్లను బహూకరించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి విజయలక్ష్మి పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: మండల కేంద్రంలో ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు నిర్వహిస్తున్న మునుగోడు నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని ఎస్ఐ రాఘవేందర్ గౌడ్ కోరారు. వాలీబాల్ టోర్నమెంట్‌కు సంబంధించిన పోస్టర్‌ను పోలీస్‌స్టేషన్ ఆవరణలో గురువారం ఎస్ఐ ఆవిష్కరించారు.

సంస్థాన్‌నారాయణపురం: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో నూతన సభ్యత్వం కోసం రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి తెలిపారు. ఈనెల 12నుంచి ఫిబ్రవరి 5వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చౌటుప్పల్ టౌన్ : తెలంగాణ మలిదశ ఉద్యమంలో జల్లా శంకర్ కీలక పాత్ర పోషించారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యామ్ సుందర్‌రావు అన్నారు. చౌటుప్పల్ కు చెందిన పూర్వ ఏబీవీపీ నాయకుడు జల్లా శంకర్ అనారోగ్యంతో అకాల మృతి చెందారు. జల్లా శంకర్ (35) మృతదేహంపై శ్యామ్ సుందర్‌తో పాటు బీజేపీ రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, కర్నాటి ధనుంజయ్య, దోనూరు వీరారెడ్డి, చౌటుప్పల్ మునిసిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ పి. శ్రీధర్ బాబు, జి. సురేందర్ రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వలిగొండ: నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తిని నగేష్‌గౌడ్, నాయకులు గరిసె రవి, మహ్మద్ సయ్యద్, లింగస్వామి, సాయి, దేవేందర్, శివ, వీరస్వామి, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ మునిసిపాలిటీ : ఉపాధ్యాయుల సమస్యలపై పీఆర్‌టీయూ నిరంతరం పనిచేయడం అభినందనీయమని చౌటుప్పల్ మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ముద్రించిన పీఆర్‌టీయు క్యాలెండర్‌ను తంగడపల్లి పాఠశాలలో ఆవిష్కరించారు.

మోత్కూరు : క్రీడలతో శారీరక దారుఢ్యం పొంపెందడంతో పాటు మానసిక ఉల్లాసం, సమయస్ఫూర్తి పెంపొందుతాయని మదర్ డెయిరీ మాజీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. సంక్రాంతి సందర్భంగా పాటిమట్ల యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామ స్థాయి క్రీడా, సాంస్కృతిక పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కబడ్డీ, వాలీబాల్, షటిల్ పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

మోత్కూరు : పట్టణంలోని పెద్దమ్మతల్లి బ్రహ్మోత్సవాలు ఈ నెల 13నుంచి 15 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మన్నె భీమయ్య, కోమటి మత్స్యగిరి తెలిపారు. ఆలయ కమటి సభ్యులు తిరుమలగిరిలోని ఎమ్మెల్యే మందుల సామేల్ నివాసానికి వెళ్లి ఆయన్ను సన్మానించి, ఆహ్వాన పత్రిక ఇచ్చి ఈ నెల 14న నిర్వహించనున్న పెద్దమ్మతల్లి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వానించారు.

రాజాపేట: మండలంలోని బొందుగుల గ్రామంలోని బొందుగుల బొగడ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 14 నుంచి 17వరకు నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి ధర్మపురి వినయ్ తేజ, ధర్మపురి సాయి తెలిపారు. 14న భోగి మంటలు, 15న ఎడ్ల బండ్ల ఊరేగింపు, 16న కల్యాణోత్సవం, రథోత్సవం, 17న చక్రతీర్థం జరుగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మోత్కూరు : స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ, జీఎల్ఎన్‌రెడ్డి యువసేన ఆధ్వర్యంలో ఈ నెల 12న మోత్కూరులో శ్రీలక్ష్మీనర్సింహ ఆస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడారు.

భువనగిరి రూరల్: గత ప్రభుత్వంలో మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏవీ.కిరణ్ కుమార్, మునిసిపల్ వైస్‌చైర్మన్ చింతల కిష్టయ్య డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

మోటకొండూర్ : అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తేజంరెడ్డి తెలిపారు. మండలంలోని ఇక్కుర్తి గ్రామ శివారులోని బిక్కేరు వాగునుంచి నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తుండగా పెట్రోలింగ్‌కు వెళ్లిన పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్ బడికె రాజేష్, గండికోట కృష్ణ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

యాదగిరిగుట్ట రూరల్ : పేదల పక్షాన నిలిచి, వారి సమస్యలపై పోరాడేదే సీపీఐ అని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు పేరబోయిన పెంటయ్య అన్నారు. గురువారం కొత్తగుండ్లపల్లి గ్రామంలో వారు పార్టీ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. కార్యక్రమంలో పేరబోయిన మహేందర్, బంగారి ఉన్నారు.

నేటినుంచి జిల్లాకేంద్రంలో సంబురాలు



సమావేశంలో మాట్లాడుతున్న జిట్టా బాలకృష్ణారెడ్డి

భువనగిరి టౌన్, జనవరి 11: సంక్రాంతి పండుగ విశిష్టతను చాటేలా, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా మూడు రోజుల పాటు సంక్రాంతి సంబురాలు, జిల్లాస్థాయి గ్రామీణ క్రీడలు నేడు భువనగిరిలో ప్రారంభంకానున్నాయి. యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో జిట్టి రాధమ్మ ఫౌండేషన్ సహకారంతో 12, 13, 14 తేదీల్లో నిర్వహిస్తున్న వేడుకలకు స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాట్లు పూర్తిచేశారు. కబడ్డీ వాలీబాల్, ఖోఖో, క్యారమ్స్‌తో పాటు తెలంగాణ సంప్రదాయ క్రీడలు గిల్లిదండా, తాడు బొంగరం, బెచ్చలాట, విద్యార్థులకు, ప్రతిభా పాటవ పోటీలు మహిళలకు ముగ్గులు, లెమన్ స్పూన్, స్కిప్పింగ్, మ్యూజికల్ చైర్, వామనగుండ్లు, తొక్కుడు బిల్ల తదితర తెలంగాణ సంప్రదాయ ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు తెలంగాణ ఉద్యమకారుడు, సంబురాల నిర్వాహకుడు జిట్టి బాలకృష్ణారెడ్డి గురువారం ఏర్పాట్లను పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో భువనగిరి నుంచే తెలంగాణ సంబురాలు ప్రారంభమయ్యాయని, తిరిగి అదే వేదికనుంచి ఉద్యమస్ఫూర్తిని చాటుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎడ్ల రాజేందర్‌రెడ్డి, గోమారి సుధాకర్‌రెడ్డి, దాసరి శ్రీనివాస్, అందె శంకర్ పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం



కేజీబీవీకి ఫర్నీచర్‌ను అందజేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

తుర్కపల్లి, జనవరి 11: కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయానికి భువనగిరి రోటరీ క్లబ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎస్‌వో అనిత అన్నారు. గురువారం మండలంలోని రామపురం గ్రామంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయానికి భువనగిరి రోటరీ క్లబ్, డాక్టర్ పద్మజ సంతాన సాఫల్య కేంద్రం హైద్రాబాద్, ఎనరేశ్ సాయి తేజ ఫర్నీచర్ భువనగిరి సహకారంతో రూ.91 వేల విలువ చేసే ఫర్నీచర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌వో అనిత మాట్లాడుతూ పాఠశాలకు సౌండ్ బాక్స్ క్రీడా సామాగ్రి, బెంచీలు, 10 కుర్చీలు, బీరువాను ఎస్‌వోకు అందజేశారని తెలిపారు. సహకారం అందించిన ప్రతీ ఒక్కరీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. రోటరీ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ తిరునగిరి రంగయ్య మాట్లాడుతూ సమాజ సేవలో రోటరీ క్లబ్ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ చైర్మన్ డాక్టర్ ఎల్లం బుచ్చిరెడ్డి, కొక్కొలకొండ నిమ్మయ్య, అసిస్టెంట్ గవర్నర్ గడ్డం జ్ఞానప్రకాశ్‌రెడ్డి, గుమ్మడల వీరేశం పాల్గొన్నారు.

కోర్టు ఆదేశాలను పట్టించుకోవడంలేదని ఫిర్యాదు

భువనగిరి అర్బన్, జనవరి 11: కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ సర్పంచ్ కాయితి రమేష్, కార్యదర్శి బోరం గీతపై డీపీవో సునంద ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామానికి చెందిన కూసుకుంట్ల పృథీరాజ్‌రెడ్డి గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డికి ఫిర్యాదు అందజేశారు. "వినతి పత్రం అందజేసిన వారిలో రాంరెడ్డి, మల్లేశం, కృష్ణ ఉన్నారు.

కంపోస్టుయార్డు నిర్వహణలో నిబంధనలు పాటించాలి




కంపోస్ట్ యార్డును పరిశీలిస్తున్న చైర్మన్ ఆంజనేయులు

భువనగిరి టౌన్, జనవరి 11: నిబంధనల మేరకు కంపోస్ట్ యార్డును నిర్వహించాలని లేని పక్షంలో చర్యలు తప్పవని భువనగిరి మునిసిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు హెచ్చరించారు. భువనగిరి మునిసిపల్ కంపోస్ట్ యార్డును చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు గురువారం పరిశీలించారు. పట్టణంలో రోజువారీగా ఉత్పత్తి అయ్యే సుమారు 35 మెట్రిక్ టన్నుల చెత్తను పారిశుధ్య సిబ్బంది వాహనాల ద్వారా కంపోస్ట్ యార్డుకు తరలించి తడి, పొడి చెత్తగా వేరు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చైర్మన్ కంపోస్ట్ యార్డును పరిశీలించారు. కంపోస్ట్ యార్డులో ఏర్పాటు చేసిన పార్కును పరిశీలించి, నిర్వాహణ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలను విస్మరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలి

చౌటుప్పల్ మునిసిపాలిటీ, జనవరి 12: చౌటుప్పల్ మునిసిపాలిటీలోని పదో వార్డులో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మునిసిపాలిటీ నిధులు కేటాయించాలని కౌన్సిలర్ బొడిగె అరుణబాలకృష్ణ ఆ ధ్వర్యంలో మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుకు గురువారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి.బాబాషరీఫ్, కాంగ్రెస్, బీజేపీ మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ కోయ్యడ సైదులు, పోలోజు శ్రీధర్‌బాబు, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మి, బండమీది మల్లేశం, సీపీఎం నాయకుడు దండ అరుణ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు పరమేష్, బాలకృష్ణ పాల్గొన్నారు.

క్రీడా పోటీలతో ప్రతిభ వెలుగులోకి



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న జంగారెడ్డి

వలిగొండ, జనవరి 11: గ్రామీణ క్రీడలతో క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయవచ్చని ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి తెలిపారు. మండలంలోని ఎదుల్లగూడెం బస్‌స్టాప్ వద్ద ఏజేఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా వెలిమినేటి జంగారెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక ధారుఢ్యానికి, మానసిక వికాసానికి దోహదపడతాయన్నారు. క్రీడల్లో మొదటి బహుమతి లింగరాజుపల్లి గ్రామ జట్టుకు రూ.15,116తో పాటు షీల్డ్‌ను, ద్వితీయ బహుమతిని పహిల్వాన్‌పురం జట్టుకు రూ.10116 నగదుతో షీల్డ్‌ను అందజేశారు.